




సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ భార్గవ్ తేజ. చిత్రంలో మంత్రి టిజి.భరత్

'గాజులదిన్నె' పనులు అస్తవ్యస్తం

- పూర్తికాని గేట్ల ఆధునీకీకరణ - ముంపు రైతులకు అందని పరిహారం

ప్రజాశక్తి - గోనెగండ్ల

గాజులదిన్నె ప్రాజెక్టు ఆనకట్ట ఎత్తు పెంచే నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా, నత్తనడకన సాగుతున్నాయి. అలాగే ప్రాజెక్టు గేట్ల ఆధునీకరణ పనులు కూడా పూర్తి కాలేదు. ఆనకట్ట ఎత్తు పెంచడం వల్ల రైతుల పొలాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. ముంపు రైతులను గుర్తించినప్పటికీ ఇప్పటి వరకు పరిహారం అందలేదని రైతులు అంటున్నారు.


నీటి విడుదలకు సిద్ధంగా లేని గేట్లు

కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ఉన్న ఏకైక సాగు, తాగునీటి వనరు గోనెగండ్లలోని గాజులదిన్నె (సంజీవయ్య సాగర్) ప్రాజెక్టు. దీని పూర్తిస్థాయి నీటిమట్టం 4.5 టిఎంసిలు. ఈ ప్రాజెక్టులోని కుడి కాలువ కింద 20,620 ఎకరాలు, ఎడమ కాలువ కింద 3,752 ఎకరాలు కలిపి మొత్తం 24,372 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ సాగు భూమికి సాగునీరందించే ఉద్దేశంతో హంద్రీనదిపై ఈ ప్రాజెక్టును 1977లో నిర్మించారు.

నత్తనడకన ఆనకట్ట ఎత్తు పెంపు పనులు

గాజులదిన్నె ప్రాజెక్టు సాగునీటితో పాటు జిల్లాలోని పత్తికొండ, క్రిష్ణగిరి, డోన్, దేవనకొండతోపాటు కర్నూలు నగరానికి నీటిని అందించే తాగునీటి రిజర్వాయర్‌గా మారిపోయింది. తాగునీటికి వినియోగించుకున్నా సాగునీటికి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రాజెక్టు ఆనకట్ట ఎత్తును ఒక మీటరు మేర పెంచి నూతన గేట్లను అమర్చి నీటి సామర్థ్యాన్ని 4.5 టిఎంసిల నుంచి 5.5 టిఎంసిలకు పెంచేందుకు గత వైసిపి ప్రభుత్వం రూ.57.35 కోట్లతో 2022 సంవత్సరం ఏప్రిల్‌లో పనులను ప్రారంభించింది. బిఎన్‌బి ఇన్‌ఫ్రా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ పనులను చేజిక్కించుకుని చేపట్టింది. నిధుల కొరతో, నిర్లక్ష్యమో తెలియదు కానీ ప్రారంభించిన నాటి నుంచే ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇప్పటిదాకా 80 శాతం పనులు పూర్తయ్యాయి.


కోతకు గురైన ఆనకట్ట

చిన్నపాటి వర్షానికే మట్టి జారి కోతకు గురైన ఆనకట్ట

ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకే కట్ట నుంచి మట్టి కిందికి జారిపోయి కట్ట కోతకు గురయింది. చిన్నపాటి వర్షాలకే ఇలా ఉంటే మున్ముందు భారీ వర్షాలు కురిస్తే కట్ట ఎలా ఉంటుందోనని సమీప గ్రామాల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే తగిన చర్యలు తీసుకుని ఎలాంటి పగుళ్ళు ఏర్పడకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.

నిండిన టు డ్రైన్

ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం ఉన్నప్పుడు ప్రాజెక్టు నుంచి వచ్చే సీపేజీ వాటర్ బయటకు వెళ్లి ఆనకట్ట సురక్షితంగా ఉండడానికి ఆనకట్టను అనుకొని టుడ్రైన్ నిర్మిస్తారు. ఈ టుడ్రైన్ కూడా ఇటీవల కురిసిన తేలికపాటి వర్షాలకే ఆనకట్ట నుంచి జారి వచ్చిన మట్టి, నీటితో నిండిపోయింది. భవిష్యత్తులో ప్రాజెక్టుకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు మున్ముందు కురిసే భారీ వర్షాలకు జారి వచ్చే మట్టి ఈ టు డ్రైన్ ద్వారా సమీపంలోని పొలాల్లో మేట వేస్తుందని సమీప పొలాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పూర్తికాని గేట్ల ఆధునీకీకరణ పనులు

ప్రాజెక్టు ఎత్తు ఒక మీటరు పెంచినందుకు ఆనకట్టకు ఉన్న 6 గేట్లకు ఆధునీకరించే పనులు చేపట్టారు. అవి అసంతపూర్తిగా ఉన్నాయి. నూతన గేట్లను అమర్చినప్పటికీ ప్రాజెక్టులోకి పూర్తిస్థాయిలో నీరు చేరినప్పుడు గేట్లను ఎత్తి నీటి విడుదల చేసి తిరిగి దించేందుకు వీలుగా గేట్ వైర్‌రోప్‌లను ఇంతవరకు అమర్చలేదు. అనుకోకుండా భారీ వర్షాలు కురిసి తక్కువ సమయంలోనే ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండితే పరిస్థితి ఏమిటని సమీప గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే గేట్లకు రోప్‌లను అమర్చి గేట్ల ఆధునీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ముంపు రైతులకు అందని పరిహారం

ఆనకట్టను ఒక మీటరు ఎత్తు పెంచడంతో మండలంలోని ఐరన్‌బండ, ఎన్నెకండ్ల, గంజిహళ్లి, నెరేడుప్పలతో పాటు వివిధ గ్రామాల్లో సుమారు 430 ఎకరాల భూమి ముంపునకు గురవుతున్నట్లు సమాచారం. ఈ భూములకు సంబంధించి ఇంతవరకు తమకు ఎలాంటి పరిహారమూ అందించలేదని ఆయా గ్రామాల ముంపు రైతులు వాపోతున్నారు. ఈ భూములు సారవంతమైనవని, మార్కెట్‌లో ఎకరా సుమారు రూ.20 నుంచి రూ.30 లక్షలు పలుకుతున్నాయని, భూములకు ప్రభుత్వం ప్రకటించిన నామమాత్రపు పరిహారం తమకు సరిపోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదటి విడతలో ఇప్పటివరకు 300 ఎకరాలకు ఎకరాకు రూ.4.25 లక్షల చొప్పున రూ.12.60 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు.

రెండు వారాల్లో గేట్ల పనులు పూర్తి

- డ్యామ్ ఎఇ చిన్న అలీ

ప్రాజెక్టు పనులు ఇప్పటివరకు 80 శాతం పూర్తయ్యాయి. గుత్తేదారునికి రూ.10 కోట్ల మేర బకాయి రావాల్సి ఉంది. గేట్ల పనులు పూర్తి చేసే విషయంలో ఇప్పటికే ప్రాజెక్టు ఉన్నతాధికారుల ద్వారా గుత్తేదారుని సంప్రదించాం. చైన్ బ్లాక్, వైర్ రోప్‌లతో పాటు గేట్లకు సంబంధించిన సామగ్రిని తెప్పించే పనిలో ఉన్నాం. రెండు వారాల్లోపు గేట్ల పనులను పూర్తి చేస్తాం.

నీటి ఎద్దడి నివారణకు కృషి

- శుద్ధమైన తాగు నీరందించేలా చర్యలు
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి భరత్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరానికి నీటి ఎద్దడి లేకుండా, శుద్ధమైన తాగునీరందించేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టిజి.భరత్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక న్యూ మున్సిపల్ కౌన్సిల్ హాలులో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి భరత్ మాట్లాడారు. వర్షాకాలంలో నగరంలో చాలా చోట్ల పైపు లైన్ల ద్వారా బురద నీరు వస్తున్నాయని, శాస్త్రీయ రసాయనమైన అల్యూమినియం సల్ఫేట్ ద్రావణాన్ని వాడి శుద్ధమైన నీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ప్రజల తాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని చోట్ల సరైన సమయంలో అందజేయాలని తెలిపారు. పైపు లైన్లు, కుళాయిలు దెబ్బతినడం వల్ల చాలా చోట్ల పట్టుకునే నీటి కంటే వృథా అయ్యే నీరు ఎక్కువ శాతం ఉందని చెప్పారు. వాటిని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే దిశగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. వేసవి, వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, వాటి నివారణ కోసం తమ హైపో పరిశ్రమ నుంచి ఉచితంగా హైపో ద్రావణాన్ని అందజేస్తామని తెలిపారు. వాటిని అవసరం ఉన్న చోట పిచికారి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో కొద్దిపాటి వర్షాలు కురిసినా ఓల్డ్ టౌన్, బుధవారపేట ప్రాంతాల్లోకి నీరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ముందుగా హంద్రీ నదిలో సిల్ట్, బురదను తొలగించేలా ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ప్రదేశాలు చూపించిన తర్వాత వాటిని ఖాళీ చేయించాలని, వారు రోడ్డు మీద వ్యాపారం చేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన చర్యలు ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. పాదచారుల కోసం ఫుట్ పాత్ క్లియర్‌గా ఉండేలా చూడాలన్నారు. గతంలో రింగ్ రోడ్డుకు సంబంధించి సెయింట్ జోసెఫ్ కళాశాల వద్ద ఎంట్రీ ఇచ్చి ఓల్డ్ టౌన్‌లో ముగించేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. సాయిబాబా గుడి వరకు వచ్చి పనులు ఆగిపోయాయని, దాని వల్ల కొంత మేరకు ట్రాఫిక్ తగ్గే అవకాశం ఉందని చెప్పారు. దానిపై కూడా దృష్టి సారించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన ప్రత్యామ్నాయ మార్గాలతో పాటు ఫ్లైఓవర్స్ కూడా నిర్మించాలని తెలిపారు. నిరాశ్రయుల కోసం ఏర్పాటు చేసిన గృహాల్లో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలన్నారు. టిడ్కోకు సంబంధించి అర్హులకు గృహాలను అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. హంద్రీ నదిలో ఎక్కువ శాతం డ్రైయినేజీని డంప్ చేస్తున్నారని, అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ టాయిలెట్స్‌కు సంబంధించి మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహణ చేసి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలంలో మొక్కఉ నాటి అందుకు తగిన రిపోర్టు ఇవ్వడంతో పాటు వాటికి సరైన విధంగా రక్షణ ఏర్పాటు చేయాలన్నారు. పెద్ద పెద్ద చెట్లను నరకకుండా పర్యావరణాన్ని రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 17న బక్రీద్ సందర్భంగా ఈద్గాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ పాల్గొన్నారు.

జిల్లాకు న్యాయం జరిగేనా..?

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకు కేటాయించిన శాఖలతో ఉమ్మడి కర్నూలు జిల్లాకు న్యాయం జరుగుతుందా లేదా అని ప్రజల్లో చర్చ సాగుతోంది. ఎన్ఎమ్‌డి.ఫరూక్‌కు కేటాయించిన న్యాయ శాఖ ద్వారా టిడిపి హామీ ఇచ్చిన కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు సాధ్యం అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. మైనార్టీ శాఖ ద్వారా జిల్లాలోని మైనార్టీలకు మేలు జరిగే ఆస్కారం ఉందని చెబుతున్నారు. బీసీ.జనార్ధన్ రెడ్డికి రోడ్లు, భవనాల శాఖ కేటాయించడం ద్వారా జిల్లాలోని రోడ్ల పరిస్థితి మారుతుందేమే వేచి చూడాలి. టిజి.భరత్‌కు కేటాయించిన పరిశ్రమల శాఖ ద్వారా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు సాధ్యమవుతుందో లేదో, ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హబ్ రూపురేఖలు మారుస్తారో లేదో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

ప్రమాదకరంగా బడి బస్సులు

ప్రయివేట్ పాఠశాలల బస్సులు చట్ట ప్రకారం నిబంధనలు అన్నీ పాటించి తీరాలని, ఫిట్‌నెస్ ధ్రువీకరణ ఉండాలని రవాణా శాఖ అధికారులు నిర్దేశిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లావ్యాప్తంగా 1,014 ప్రయివేట్ పాఠశాలల బస్సులు ఉన్నాయి. వాటిలో ఇప్పటి వరకూ 911 బస్సులు ఫిట్‌నెస్ పొందాయి. ఇంకా 103 బస్సులు ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్నాయి. కర్నూలు జిల్లాలో 416 ప్రయివేట్ పాఠశాలల బస్సులు ఉండగా వాటిలో 350 బస్సులు ఫిట్‌నెస్ కలిగి ఉన్నాయి. నంద్యాల జిల్లాలో 598 ప్రయివేట్ పాఠశాలల బస్సులు ఉండగా వాటిలో 561 బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉంది. మిగిలిన బస్సులు ఫిట్‌నెస్ లేకుండానే విద్యార్థులను తరలించేందుకు ఉపయోగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా అనుమతి పొందిన పాఠశాలలు విద్యార్థులను తీసుకెళ్లేందుకు ఆటోలు, టాటా మ్యాజిక్‌నూ ఉపయోగిస్తున్నాయి. పది మందికి మాత్రమే అనుమతి ఉన్న టాటా మ్యాజిక్‌లో 20 మందికి పైగా చిన్నారులను తరలిస్తున్నారు. దీనికి తోడు పాఠశాల వాహనాలకు ఉండాల్సిన కనీస నిబంధనలనూ పాటించడం లేదు. లోపల ఖాళీ లేక చిన్నారుల పుస్తకాల బ్యాగులను వాహనం బయటి వైపున వేలాడదీస్తున్నారు.

విస్తారంగా వర్షాలు...

నైరుతి రుతుపవనాల ప్రభావంతో జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరపిలేని వర్షాలతో ఉరుములు, మెరుపులతో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. సాధారణ వర్షపాతం కంటే ఇప్పటికే అధిక వర్షపాతం నమోదవుతోంది. వర్షం కురిసిన ప్రాంతాల్లో వాగులు, చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. ఇప్పటికే చాలా పొలాల్లో సారవంతమైన మట్టి కొట్టుకుపోయింది. ఎక్కడ చూసినా పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. ఇంకా మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖాధికారులు తెలుపుతున్నారు. మట్టి మిద్దెలు కూలిపోతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కాలనీలు, గ్రామాలు నీటితో నిండుకున్నాయి. ఇంకా జూన్ మొదటి వారానికి ఇంతటి వర్షం కురవడం అరుదుగా ఉందని, ఇలాగే కురిస్తే పొలాలు కోతకు గురయి సారవంతమైన మట్టి సైతం కొట్టుకుపోయి నేల రాయిబారుతుందని, తద్వారా దిగుబడులు తగ్గుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పొలాల్లో ఎరువులు వేసి దుక్కులు చేసుకున్న పొలాల్లో మట్టి కొట్టుకుపోయింది. సారవంతమైన మట్టి కొట్టుకుపోతే సరైన పంటలు పండవని, తద్వారా దిగుబడులు తగ్గుతాయని రైతులు పేర్కొంటున్నారు. మగశిర కార్తె ముగిశాక సాగుకు అనుకూలంగా ఉంటుందని, వ్యవసాయ పంటల సాగు మొదలు పెట్టాలని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. వాస్తవానికి ఇప్పుడు ఇంతగా కురిసిన వర్షం విత్తన సాగు తర్వాత కురవకపోతే గతేడాదిలా పంటలు వచ్చే సమయానికి వర్షం లేకుంటే తీవ్ర నష్టాలు చవి చూడాల్సిన పరిస్థితులు ఉంటాయని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రైతుల వ్యవసాయ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ఆర్బికెల్లో అందుబాటులో పెట్టామని, రైతులు అధైర్య పడొద్దని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.



నాన్నఅంటే...!



నీ కుటుంబానికి ధైర్యం...నిన్ను కాపాడి రక్షించే బలం.. నువ్వు కోరకుండానే కరుణించే దైవం.

నాన్నంటే...నీ రెండో కంటి రెప్ప...నీకు శ్వాస, నీ పైనే అతని ధ్యాస..నిన్ను భుజాలపై మోసిన హీరో....నిన్ను చేయి పట్టి నడిపించిన గైడ్.

నాన్నంటే... నువ్వు పుడుతూనే పదిమందితో చెప్పి ఆనంద బాష్పాలతో తీపి మిఠాయితో పండగ చేసిన మధ్యవర్తి...

నీకు ఒక సమాజాన్ని పరిచయం చేసిన నిజాయితీ గల స్నేహితుడు.

నాన్నంటే... నీకు జ్వరం వస్తే, అమ్మకు పొద్దంతా ఊపిరి సలపని పనితో అలసిపోయి ఉన్నదని ఆమెకు విశ్రాంతి నిచ్చి రాత్రంతా మేలుకొని, నిన్ను భుజాన వేసుకుని, సిరప్ వేస్తూ, నుదిటి పై తడి గుడ్డ వేసి, నీకు తగ్గాక, భగవంతునికి ధన్యవాదాలు చెప్పి సేద దీరే గొప్ప సేవకుడు.

నీవు బడికి వెళ్లి రావడానికి ఆయనే ఒక వాహనం అవుతాడు..

కుటుంబం కోసం రక్తాన్ని స్వేదంగా మార్చి అవసరమైతే ప్రాణాన్ని కూడా ఇవ్వడానికి వెనుకాడని, వీరుడు, సూరుడు.

నాన్నంటే... ఒక కోట, కుటుంబానికి ఏక వ్యక్తి సైన్యం..నీ సహాధ్యాయిగా, ఆటలలో చెలికాడుగా, అన్న ప్రాసన నుండి నీ ఉద్యోగ, వివాహ, సంసార సపర్యలన్నింటిలో దిశా నిర్దేశించే మహారాజు...

అంత ఉన్నత మయిన నాన్నకు శత సహస్ర వందనాలు అర్పిద్దాం.

16 జూన్ 2024 (ఫాదర్స్ డే సందర్భం) అందరు నాన్నలకు అంకితం

-డాక్టర్ బివి. స్వరూప్ సిన్హా, కర్నూలు

విద్యా రంగానికి పెద్దపీట వేస్తాం

ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్


విద్యార్థులకు కిట్లను పంపిణీ చేస్తున్న గౌరుచరిత

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి అన్నారు. శనివారం ఓర్వకల్ మండలం నన్నూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా కానుక కిట్లనుపంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రణేష్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గౌరుచరిత, తహశీల్దార్ నటరాజన్, ఎంపిడిఒ డి మల్లేశ్వరి, ఎంఇఒ ఓంకార్ యాదవ్, టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, టిడిపి నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులకు ఎమ్మెల్యే కిట్లను పంపిణీ చేసిన అనంతరం పాఠశాలలో మొక్కల నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని బావి భారత పౌరులుగా మారాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఎమ్మెల్యే కోరారు. టిడిపి నాయకులు కాజనీయా, విజయుడు పాల్గొన్నారు.

నగరాన్ని వెంటాడుతున్న ప్రధాన సమస్యలు

ఇంటి పన్ను, విద్యుత్ బిల్లుల లాంటి భారాలు తగ్గించాలి-మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల దృష్టికి సమస్యలు
నూతన ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన- వ్యాపార, వాణిజ్య, విద్య, వైద్య రంగాలు, వివిధ కాలనీల అసోసియేషన్ల తీర్మానం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్


పిపిఎస్ఎస్ ఏర్పాటు చేసిన వివిధ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది నాగేంద్రనాథ్

కర్నూలు నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కొత్త ప్రభుత్వం దృష్టి సారించాలని బిఎఎస్ కళ్యాణ మండపంలో జరిగిన వ్యాపార, వాణిజ్య, విద్య, వైద్య రంగాలు, వివిధ కాలనీల అసోసియేషన్ల సమావేశం తీర్మానం చేసింది. అద్దె విలువపై ఐదేళ్లకు ఒకసారి విధించే ఇంటి పన్నుల ఆస్తి విలువపై ఇంటి పన్ను విధించే చట్ట సవరణ చేసిన గత ప్రభుత్వ నిర్ణయాలపై పలు సంఘాల ప్రతినిధులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు కెఇ.జగదీష్ అధ్యక్షతన శనివారం బిఎఎస్ కళ్యాణమండపంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం విస్తృత సమావేశం నిర్వహించింది. సమావేశంలో సీనియర్ న్యాయవాది నాగేంద్రనాథ్, ప్రైవేటు విద్యాసంస్థల సంఘం రాష్ట్ర ప్రతినిధి రవీంద్ర పుల్లయ్య, ఐఎంఎ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ రాహుల్, న్యాయవాది రిటైర్డ్ డిఎస్‌పి పాపారావు, ఆర్‌టిఐ కార్యకర్త రవికుమార్, వివిధ కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు మద్దిలేటి, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడారు. వారి మాటల్లో....

ఆస్తి విలువపై పన్ను విధించే విధానం వల్ల ఆస్తివిలవ పెరిగినప్పుడల్లా ఇంటి పన్నులు పెరుగుతున్నాయి. దీనికి తోడు విద్యుత్ బిల్లులపై 8 రకాల అదనపు చార్జీలు వేస్తున్నారు. ఈ విధానాల వల్ల గడిచిన ఐదేళ్లలో ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు నూరు శాతానికి పైగా పెరిగాయి. ప్రజలకు భారంగా పెంచిన ఇంటి పన్ను, కరెంటు చార్జీలను రద్దు చేయాలి. నగరంలో వివిధ కేంద్రాలలో అవసరానికి మించి అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ సెన్సార్ కెమెరాలు వివిధ వాహనాలపై కోట్ల రూపాయల ఫైన్‌లను వెంటనే రద్దు చేయాలి. పాలకవర్గం విధానాల వల్ల అభివృద్ధిలో అసమానతలు ఉన్నాయి. నందికొట్కూరు రోడ్డులో వర్షం వచ్చిన ప్రతిసారి మోకాలు లోతు నీళ్ల నిలిచి ట్రాఫికుకు అంతరాయం కలుగుతుంది. నగరంలో అనేక కాలనీలలో వర్షం వస్తే ఇంట్లో నుండి బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. కర్నూలు సమీపంలోని జాతీయ రహదారికి చెందిన సర్వీస్ రోడ్లు, నగరంలో ఆర్అండ్‌బి రోడ్ల విస్తరణ చేయనందువల్ల ప్రమాదాలు జరిగి అనేకమంది ఆస్పత్రిపాలవు తున్నారు. కొందరు మరణించారు. ఈ మధ్య కాలంలోనే సూర్య దేవాలయం దగ్గర ఒక యువకుడు ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లాడు. మెడికల్ కాలేజీ సమీపంలో వైద్య విద్యార్థి మరణించాడు. ప్రతిరోజు ప్రమాదాలు జరగడంతో పాటు ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. గ్రంథాలయం పన్ను ఎనిమిది శాతం వసూలు చేయాలి. పన్నులు విధించే విధానంలో హేతుబద్ధత లేదన్నారు. జిల్లాలోని లైబ్రరీల ద్వారా ఏడాదికి రూ.ఆరు లక్షలు వసూలు చేయాలి. రూ.1.6 లక్షలు మాత్రమే వసూలు అయింది. పన్నులు వసూలు చేయడానికి పాత పద్ధతిని అమలు చేయాలి. ర్యాంకింగ్ కోసం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడం పేరుతో డబ్బులు వధా చేస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ర్యాంకింగ్ కోసం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో భాగంగా గోడలకు రంగులు వేసి డబ్బులు వృథా చేస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో దోమలు ఈగలపై కార్పొరేటర్లు స్పందించి వాటి నివారణ చర్యల కోసం అధికారులపై ఒత్తిడి పెంచాలి. ప్రజలు రోగాల బారిన పడకుండా శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమస్యలన్నింటిపై ప్రభుత్వం స్పందించాలని కోరుతూ సమావేశం తీర్మానం చేసింది. సమస్యలను మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల దృష్టికి తేవాలని సమావేశం తీర్మానించింది. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన చేస్తామని వివిధ సంఘాల ప్రతినిధులు హెచ్చరించారు. ఎం.నాగరాజు వివిధ సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా కార్యదర్శి రత్నపాల్, పెట్రోల్ బంకుల యజమానుల సంఘం ప్రతినిధి రంగస్వామి, బంగారు వ్యాపారస్తుల సంఘం ప్రతినిధి మహేష్, న్యాయవాదులు మాజీ పిపిఎస్ఎ సుభాన్, రాము, గురు శంకర్, నగరంలోని వివిధ కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు వన్నూరు సాహెబ్, విజయ్, గోపాల్ రెడ్డి, యూనిస్, కే శ్రీనివాసులు, సి.వి. వర్మ, ఏ వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, రమణ గౌడు, శశి కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఫోటోవీడియో జర్నలిస్టు అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులుమీసాల రామస్వామి కోరారు. శనివారం పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రివర్యులు టిజి. భరత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీసాల రామస్వామి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని కోరారు. అక్రిడిటేషన్ కార్డులు ఉన్న లేకున్నా గుర్తింపు కార్డులు ఉన్న అర్హులైన జర్నలిస్టులందరికీ 3 సెంట్లు స్థలం ఇవ్వాలని, ప్రెస్‌క్లబ్ నిర్మాణం చేపట్టాలని, రైల్వే పాస్‌లను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మధుసూదన్‌రెడ్డి, రామన్న, శాలన్న, ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.



టిజి.భరత్‌కు వినతిపత్రం ఇస్తున్న రామాస్వామి, మధు, ప్రసాద్ , శాలు

కలెక్టర్‌ను కలిసిన ఎంపీ ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :



జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజనను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టిడిపి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యేలు నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

19, 20 తేదీల్లో కేంద్ర కరువు బృందం పర్యటన

డిఆర్‌ఒ కె.మధుసూదన్ రావు వెల్లడి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కేంద్ర కరువు బృందం పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసి , కరువు తీవ్రత విషయం వారికి వివరంగా తెలియ చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిఆర్ఒ కె. మధుసూదన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించినారు. శనివారం సాయంకాలం డిఆర్ఒ ఛాంబర్‌లో కేంద్ర కరువు బృంద పర్యటన కు చేయాల్సిన ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈనెల 19 , 20 తేదీలలో కేంద్ర కరువు బృందం పరిశీలకులు జిల్లాకు రానున్న సందర్భంగా వారికి గతంలో వివరించిన విధంగా క్షేత్ర పర్యటనలో అన్ని విషయాలు వారికి అర్థం అయ్యేలాగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకుగాను కరువుకు సంబంధించిన ఫోటోలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను తయారు చేసుకోవాలని డిఆర్ఒ సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులతో కరువు విషయాలు వెల్లడించేలాగా చర్యలు ఉండాలని తెలిపారు. ముఖ్యంగా కంది పంట నష్టపోయిన మద్దికేర , చిప్పగిరి , ఆలూరు తదితర మండలాల సంబంధిత వ్యవసాయ అధికారులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది , గ్రామీణ నీటి సరఫరా విభాగ సిబ్బంది వివరించడానికి అన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించినారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్ పనులను డిఐపిఆర్ఒ పర్యవేక్షించాలని ఆదేశించినారు. ఈ సమావేశానికి సిపిఒ హిమ ప్రభాకర్ రాజు, డిఆర్‌డిఎ పిడి అమర్నాథ్ రెడ్డి , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు , డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు , జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు అనుపమ , నరసమ్మ , డిస్టిక్ సెరికల్చర్ ఆఫీసర్ విజయ్ కుమార్ , ఇన్చార్జి డిఐపిఆర్ఒ దివాకర్ రావు , వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు...

మంత్రి భరత్‌కు గౌరు దంపతుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



రాష్ట్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి కర్నూలుకు వచ్చిన పరిశ్రమలు వాణిజ్యం,ఫుడ్ ప్రాసేసింగ్ మంత్రి టిజి. భరత్‌ని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి , టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి గౌరు వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ , యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

రౌడీషీటర్‌ను అరెస్టు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - హోళగుంద



మాట్లాడుతున్న నాయకులు

ఎల్లార్తి దర్గా ఇఒ రెహమాన్‌పై దాడి చేసిన రౌడీషీటర్‌ను అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు పి.హనుమంతు, కెపి.నారాయణ స్వామి డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతు, నారాయణస్వామి, సిపిఎం మండల కార్యదర్శి లింగంపల్లి వెంకటేష్, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. దర్గాలో వృత్తి నిర్వహణలో ఉన్న ఇఒ అబ్దుల్ రెహమాన్‌పై బోయ మల్లికార్జున దౌర్జన్యంగా దర్గాలోకి దూరి ప్రజలు, అధికారుల సమక్షంలోనే దుర్భాషలాడుతూ దాడి చేశారని తెలిపారు. గాయాలయ్యేలా కొట్టిన మల్లికార్జునపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాల ని కోరారు. వక్ఫ్‌బోర్డు అధికారులకు రక్షణ కల్పించాలని షేక్ అబ్దుల్ సుభాన్, ఎస్ఎమ్‌డి.షరీఫ్ తెలిపారు. గతంలో మల్లికార్జున దుర్మార్గం, దౌర్జన్యం గురించి పట్టించుకోకపోవడంతో ఇంతటి దౌర్జన్యానికి తెగపడ్డారని తెలిపారు. బోయ మల్లికార్జున దౌర్జన్యాలకు, దుర్మార్గాలకు ఎల్లార్తి దర్గాలో ఇఒగా పని చేస్తున్న అబ్దుల్ రెహమాన్ అడ్డుగా ఉన్నాడని అబ్దుల్ రెహమాన్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డారని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆదోని అభివృద్ధికి సమిష్టి కృషి

- ఎమ్మెల్యే పార్థసారథి

ప్రజాశక్తి - ఆదోని



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

అభివృద్ధిలో వెనుకబడిన ఆదోని ప్రగతి కోసం సమిష్టిగా కృషి చేద్దామని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కోరారు. శనివారం ఆదోని మున్సిపల్ కౌన్సిల్ హాలులో కమిషనర్ రామచంద్రరెడ్డి అధ్యక్షతన ఉద్యోగులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మార్పు కోసమే ప్రజలు తనకు అధికారం ఇచ్చారని తెలిపారు. ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఉద్యోగుల కృషి అవసరమన్నారు. ఎమ్మెల్యే పిఎ అని, అధికార పార్టీ అని ఎవరైనా విధులకు ఆటంకం కలిగిస్తే తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. తాను ఎమ్మెల్యే పదవిని ఉద్యోగంగా భావిస్తున్నానని, ఐదేళ్లు తనకు అవకాశం ఉంటుందని చెప్పారు. పట్టణాభివృద్ధికి కావాల్సిన నిధులు, అవసరతను గుర్తించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించే పరపతి తనకు ఉందన్నారు. పట్టణంలో తాగునీటి పైపులైను మార్పు, రోడ్ల వెడల్పు వంటి పనులు చేయాల్సి ఉంటుందని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి వివరించారు. అందుకు కావాల్సిన నివేదిక తయారు చేసి ఇవ్వాలని ఎమ్మెల్యే పార్థసారథి ఆదేశించారు. అంతకుముందు శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. శానిటేషన్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. టిడ్కో కాలనీని సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించి త్వరలోనే లబ్ధిదారులకు గృహాల కేటాయింపు పూర్తి చేయిస్తామని తెలిపారు. మున్సిపల్ ఇంజినీర్ వెంకట చలపతి రెడ్డి, డిప్యూటీ ఇంజినీర్లు నాగభూషణం రెడ్డి, వర్మ, రాజు నాయక్, అసిస్టెంట్ ఇంజినీర్లు రాజశేఖర్ రెడ్డి, కృపాకర్, అకౌంట్ ఆఫీసర్ సాయిలత, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హరినాథ్ ఉన్నారు.

చైర్మన్‌కు పిలుపు లేదు : మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఎమ్మెల్యే పార్థసారథి నిర్వహించిన ఉద్యోగుల పరిచయ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్ శాంతకు అధికారులు సమాచారం ఇవ్వలేదని ఫోన్ ద్వారా తెలిపారు. ప్రొటోకాల్ ప్రకారం చైర్మన్ రావాల్సి ఉన్నా అధికారులు సమాచారం ఎందుకు ఇవ్వలేదో వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం ఉందని పలువురు తెలిపారు.

నరవ రమాకాంతరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి - పెద్దకడబూరు



రమాకాంతరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో టిడిపి మెజారిటీ సాధించడంతో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డికి శనివారం శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. నరవ రమాకాంతరెడ్డిని ఆయన స్వగృహంలో టిడిపి చిన్నకడబూరు నాయకులు గోనుమాను నరసన్న, కలుగొట్ల లక్ష్మన్న ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. టిడిపికి చిన్నకడబూరు నుంచి 340 ఓట్లు సాధించి పెట్టిన గోనుమాను నరసన్నకు నరవ రమాకాంతరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. టిడిపి విజయానికి కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

హామీల అమలుపై హర్షాతిరేకాలు : టిడిపి

ప్రజాశక్తి - చిప్పగిరి



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే అమలు చేయడంపై ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని టిడిపి నాయకులు తెలిపారు. శనివారం టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలీ స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్షావలీ, టిడిపి సీనియర్ నాయకులు పాముల సన్నప్ప, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు మేకల రవి యాదవ్, మాజీ ఎంపిటిసి సంగాల భాస్కర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదు హామీలపై సంతకాలు చేయడంతో చదువుకున్న నిరుద్యోగ యువత ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వృద్ధులకు పెంచిన రూ.4 వేల పింఛను ఇంటి వద్దకే అందిస్తామని తెలియడంతో అవ్వ, తాతల ఆనందానికి హద్దులు లేవన్నారు. అలాగే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, గ్రామాల నుంచి పనులు చేసుకోవడానికి పట్టణాలకు వచ్చే నిరుపేదలందరికీ కూడా అన్నా క్యాంటీన్లు అమలు చేస్తుండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

మంత్రివర్గంలో యాదవులకు సముచిత స్థానంపై హర్షం : రాష్ట్ర మంత్రివర్గంలో యాదవులకు సముచిత స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటామని తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు మేకల రవి యాదవ్, పాముల సన్నప్ప, మాజీ ఎంపిటిసి భాస్కర్, నగరడోనా అంజి యాదవ్ తెలిపారు. త్వరలోనే టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను నియమిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటామని తెలిపారు. సంఘాల చంద్ర, సునీల్ యాదవ్ పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎంఇఒ బాలనాయుడు మృతి

ప్రజాశక్తి - చిప్పగిరి



చిప్పగిరి ఎంఇఒ-2 బాలనాయుడు శనివారం గుండెపోటుతో మృతి చెందారు. బాల నాయుడు బళ్లారి పట్టణంలో నివాసం ఉంటూ చిప్పగిరిలో ఎంఇఒ-2గా విధులు నిర్వహిస్తున్నారు. జూన్ 19, 2023న ఆయన చిప్పగిరి ఎంఇఒగా బాధ్యతలు తీసుకున్నారు. శనివారం ఉదయం రోజు మాదిరిగానే చిప్పగిరికి వస్తుండగా ఇంటి దగ్గరే గుండెనొప్పి వచ్చి మరణించినట్లు బంధువులు తెలిపారు. ఈయన స్వస్థలం ఆళ్లగడ్డ కావడంతో మృతదేహాన్ని ఆళ్లగడ్డకు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎంఇఒ బాలనాయుడు మృతి వార్త విన్న ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి కార్యాలయ సిబ్బంది బాలనాయుడుకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

'ప్రాథమిక దశలో కేన్సర్‌ను నయం చేయొచ్చు'

ప్రజాశక్తి - ఆదోని

గర్భాశయ ముఖంద్వారా కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించగలిగితే నయం చేయవచ్చని ఎన్‌సిడి జిల్లా ప్రోగ్రాం అధికారి హేమలత తెలిపారు. శనివారం ఆదోని ప్రభుత్వాస్పత్రిలో డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి ఆధ్వర్యంలో కేన్సర్ స్క్రీనింగ్ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు గీతా, విజయ భారతి, సంధ్యారాణి, సామాజిక ఆరోగ్య అధికారులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఖలీల్, జె.సోమశేఖర్ స్వామి పాల్గొన్నారు.

బాబు ప్రతి హామీనీ అమలు చేస్తారు

- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీనీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అమలు చేస్తారని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావడంతో స్థానిక పార్టీ ఆఫీసులో టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడారు. ఎన్నికల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకూ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం మొదటి సంతకం డీఎస్సీపై పెట్టడంతో పాటు మరో నాలుగు హామీలు అమలు చేసి మాట నిలుపుకున్న ఘనత చంద్రబాబుదేనని తెలిపారు. నియోజకవర్గంలో కష్టపడిన ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటామని, త్వరలో అందరికీ మంచి రోజులు వస్తాయని చెప్పారు. అంతకుముందు నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పాలకుర్తి తిక్కారెడ్డికి పూలమాల వేసి మిఠాయి పంచి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి ఆదోని సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరద్వాజ్ శెట్టి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ధని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కోట్రేష్ గౌడ్, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, యువ నాయకులు కృష్ణ మోహన్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, తెలుగు యువత కోసిగి మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, కొండగేని వీరారెడ్డి, నాడిగేని వీరారెడ్డి, వట్టేప్ప గారి నరసింహులు, తిక్కస్వామి, ఈరన్న, రవి, యోబు, ఎంపిటిసి సభ్యులు రాజు, మారేష్, పర్సాని హనుమంతు, రామాంజనేయులు పాల్గొన్నారు. **ఆదోని**లోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు నివాసం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. నాలుగోసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాడేగల్ అయ్యన్న, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు శేషిరెడ్డి, తెలుగు రైతు ఆదోని అధ్యక్షులు దిబ్బనకల్ లక్ష్మన్న, సీనియర్ నాయకులు రంగన్న చౌదరి, బుద్ధారెడ్డి, తిమ్మప్ప, రైతులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)** ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సోమన్న, జిల్లా ఉపాధ్యక్షులు గుడికల్ బి.శ్రీనివాసులు, మహిళా అధ్యక్షులు నాగ శేషమ్మ, తాలూకా అధ్యక్షులు కె.రామాంజనేయులు, పట్టణ అధ్యక్షులు రఘువీరా, ప్రధాన కార్యదర్శి బి.పెద్దయ్య, నందవరం మండల అధ్యక్షులు గుంట్టెప్ప, మండల గౌరవాధ్యక్షులు నాగరాజు, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు రంగన్న, గోనెగండ్ల నాయకులు ఎం.సుంకన్న పాల్గొన్నారు.



మంత్రాలయంలో తిక్కారెడ్డికి మిఠాయి తినిపిస్తున్న నాయకులు



ఆదోనిలో బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మీనాక్షి నాయుడు



ఎమ్మిగనూరులో బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీవీ

రాజగోపురం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజ గోపురం నిర్మాణానికి రూ.1,00,116 విరాళం అందించినట్లు సూపరింటెండెంట్ జెకె.మల్లికార్జున తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు చెందిన కెపి.కృష్ణమూర్తి, కెపి.నంది నిలు రూ.1,00,116 విరాళంగా అందజేసినట్లు తెలిపారు. కర్నూలు జిల్లా నాగలాపురం గ్రామానికి చెందిన మూసాని మేఘనాథ్ రెడ్డి రూ.50 వేలు రాజగోపురం నిర్మాణానికి విరాళం అందించినట్లు చెప్పారు. దాతలకు స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రం, బాండు పేపర్ అందించి పూలమాలలతో సన్మానించారు.

'ఆదర్శ'లో మిగులు సీట్లకు దరఖాస్తు చేసుకోండి

- ప్రిన్సిపల్ రాఘవరావు

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు ఆదర్శ పాఠశాలలో 7, 8, 9వ తరగతిలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ రాఘవరావు కోరారు. శనివారం ఆయన మాట్లాడారు. ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలలో చేరడానికి ఈ నెల 22లోపు పాఠశాలలో ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, స్టడీ నఖలుతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 24న ఉదయం 10 గంటలకు ఆలూరు ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 7వ తరగతిలో 12 సీట్లు, 8వ తరగతి 12, 9వ తరగతిలో 23 సీట్లు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పట్టణానికి శాశ్వత తాగునీరందిస్తా : ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణానికి శాశ్వతంగా తాగునీరందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన తండ్రి కీర్తిశేషులు మాజీ మంత్రి బీవీ.మోహన్ రెడ్డి కల సాకారం చేసేందుకు గాజులదిన్నె ప్రాజెక్టు పైపులైన్లు ద్వారా రోజూ తాగునీరందించేందుకు ఇంటింటికీ తాగునీటి కుళాయి తెస్తామని తెలిపారు. చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు, వ్యాపారులు, ప్రజల జోలికి వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. డ్రెయినేజీలను పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్మాణాలను పూర్తి చేస్తానన్నారు. డిఇఇ మనోహర్ రెడ్డి, ఎఇ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల మన్ననలతో బీవీ గెలుపు : యుకె వెంకటేష్

కీర్తిశేషులు మాజీ మంత్రి బీవీ.మోహన్ రెడ్డి తనయునిగా రాజకీయాల్లో ఎన్నో ఒడుదుడుకులు అధిగమించి, నాయకుల్లో, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి దూసుకెళ్లి ప్రజల మన్ననలతో ఎమ్మెల్యేగా బీవీ.జయ నాగేశ్వర రెడ్డి గెలుపొందారని టిడిపి నాయకులు యుకె.వెంకటేష్ పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో టిడిపి 19వ వార్డు నాయకులు యుకె.వెంకటేష్, యుకె.రాఘవేంద్ర, యుకె.లక్ష్మణ్ ఎమ్మెల్యే బీవీని గజమాలతో సన్మానించారు. రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డికి ఇంకెవరూ సాటిలేరని, సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొంది రుజువు చేశారని తెలిపారు. టిడిపి నాయకులు మాద్రి రాజ్‌కుమార్, వీరేష్ యాదవ్, యు.వీరేష్ పాల్గొన్నారు.



బీవీని సన్మానిస్తున్న నాయకులు

ఘనంగా శ్రీవాధీంద్ర తీర్థుల స్వర్ణ రథోత్సవం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో వాధీంద్ర తీర్థుల స్వర్ణ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. శనివారం శ్రీవాధీంద్ర తీర్థుల ఆరాధన సందర్భంగా శ్రీమఠంలోని వాధీంద్ర తీర్థుల బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చనతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం వాధీంద్ర తీర్థుల బృందావన చిత్రపటాన్ని స్వర్ణ రథంపై ఉంచి పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు మంగళ హారతులు ఇచ్చారు. మేళతాళాలు, మంగళవాయిధ్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో వైభవంగా ఊరేగించారు. అనంతరం ఊయల మండపంలో బృందావన చిత్రపటాన్ని ఉంచి మంగళ హారతులతో పుష్పార్చన చేశారు. అంతకుముందు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు పూజలు నిర్వహించారు.



IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE : KURNOOL
O.S. No. 230/2023

C. Praveen Kumar ... వాది

Vs

Atturi. Vijay Kumar, S/o. Rama Swamy, 40 Years, Hindu, Business, H.No. 56-10F, Kondiah Gate, Kurnool. ... 1వ ప్రతివాది

SUIT SUMMONS TO FIRST DEFENDENT

వాది పై దావాలో మొదటి ప్రతివాది అయిన మీకు ఇచ్చిన దనదస్తా వేజును రద్దు పరచవలసినదిగా కోరుతూ పై దావా దఖలు చేసియున్నాడు. మీకు ఎలాంటి అభ్యంతరాలు వున్నచో పై కోర్టు ఎదుట 1-7-2024 వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరై తెలుపుకొనేది. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా : 1-7-2024

(By Order of the Court)

T. ESWAR BABU
Advocate for Plaintiff
Kurnool.

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
యం.వి.ఓ.పి.నెం.290/2020

షేక్.వలి ...అర్జీదారు

-వర్సెస్-

షేక్.షమీమ్ బాను మరియు ఇతరులు ... రెస్పాండెంట్లు

1వ రెస్పాండెంటుకు నోటీసు

షేక్.షమీమ్ బాను భర్త షేక్.దర్‌వేష్,
బస్.యజమాని,బస్.నెం.ఎ.పి.21-టి.యు-8292,
ఇంటి.నెం.45/204-10సి,నరసింహారెడ్డినగర్,
కర్నూలు సిటి.

పై నెంబరులో యం.వి.ఓ.పి.లో అర్జీదారు తనకు రోడ్డు ప్రమాదములో జరిగిన గాయములకు నష్టపరిహారము రూ.5,00,000/-లు ఇందుపైన అర్జీదాఖలు చేసిన తేది నుండి 12% ప్రకారము వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన మీరు 9-07-2024వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 09-07-2024

బి.అమరనాథ్,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

CITATION
BEFORE THE HON'BLE II ADDL. SR. CIVIL JUDGE AT : RAICHUR.
O.S. NO. 47/2019

Y.S. Hidayat Hussain ....Plaintiff

-Vs-

Y.S.Shaikshavali & others ....Defendants

To,

Defendant No. 9:

Smt. Shaheen Begum W/o Mehaboob Pasha Age: 43 years, Occ: Household R/o Fareedsab Mohalla, Adoni Dist : Kurnool (A.P)

WHEREAS the above named plaintiff has filed the above suit for relief of partition, separate possession and rectification of revenue records in respect of the suit schedule land.

Through this notice you/defendant No.9 is hereby summoned to appear in this Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some persons able to answer all such questions, on the **10-7-2024 at 11-00 AM** to answer the claim, and you are directed to produce on that day all the documents upon which you intended to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

Given under my Hand and Seal of this court on this 28/5/2024.

// By order of the Court //

C. Pandu
Advocate, Raichur for Plaintiff

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.844/2022 ఇన్ ఓ.యస్.నెం.1558/2022

యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...అర్జీదారులు/వాదులు

-వర్సెస్-

ఇ.విజయ లక్ష్మి మరియు ఇతరులు. ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

రెండవ ప్రతివాదికి దావా సమన్లు

ఇ.కిరణ్‌కుమార్ తండ్రి లేటు ఇ.నందగోపాల్,
ఇంటి.నెం.32/590, మేదరిస్ట్రీట్, కర్నూలు సిటి.

పై కోర్టు యందు పై అర్జీదారులు పై అర్జీ షెడ్యూలు దాఖల ఆస్థిపై ఇంజక్షన్ కోరుతూ, నీపై అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు అర్జీ పైన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 02-07-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

Vacant House plot bearing plot No.93A, in Survey No.138, admeasuring 122.22Sq Yards or 1100 Sq. Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with Boundaries.
Measuring:
East - West : 55 feets. North - South:20 feets
Bounded on :
East : Plot No.33 feet Road
West : Plot No.84B
North : Plot No.93B,&
South : Plot No.92B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 02-07-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.845/2022 ఇన్ ఓ.యస్.నెం.1558/2022

యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...అర్జీదారులు/వాదులు

- వర్సెస్ -

ఇ.విజయ లక్ష్మి మరియు ఇతరులు. ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

రెండవ ప్రతివాదికి దావా సమన్లు

ఇ.కిరణ్‌కుమార్ తండ్రి లేటు ఇ.నందగోపాల్,
ఇంటి.నెం.32/590, మేదరిస్ట్రీట్,కర్నూలు సిటి.

పై కోర్టు యందు పై అర్జీదారులు పై అర్జీ షెడ్యూలు దాఖల ఆస్థిపై ఇంజక్షన్ కోరుతూ, నీపై అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు అర్జీ పైన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 02-07-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

Vacant House plot bearing plot No.93A, in Survey No.138, admeasuring 122.22Sq Yards or 1100 Sq. Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with Boundaries.
Measuring: East - West : 55 feets. North - South:20 feets
Bounded on :
East : Plot No.33 feet Road
West : Plot No.84B
North : Plot No.93B,&
South : Plot No.92B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 02-07-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.846/2022 ఇన్ ఓ.యస్.నెం.1558/2022

యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...అర్జీదారులు/వాదులు

-వర్సెస్-

ఇ.విజయ లక్ష్మి మరియు ఇతరులు. ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

రెండవ ప్రతివాదికి దావా సమన్లు

ఇ.కిరణ్‌కుమార్ తండ్రి లేటు ఇ.నందగోపాల్,
ఇంటి.నెం.32/590,మేదరిస్ట్రీట్,కర్నూలు సిటి.

పై కోర్టు యందు పై అర్జీదారులు పై అర్జీ షెడ్యూలు దాఖల ఆస్థిని ఒక అడ్వకేటు-కమీషనర్‌ని నియమించమని కోరి అర్జీదాఖలు చేసియున్నారు. సదరు అర్జీ పైన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 02-07-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

Vacant House plot bearing plot No.93A, in Survey No.138, admeasuring 122.22Sq Yards or 1100 Sq. Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with Boundaries.
Measuring:
East - West : 55 feets. North - South:20 feets
Bounded on :
East : Plot No.33 feet Road
West : Plot No.84B
North : Plot No.93B,&
South : Plot No.92B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 02-07-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.844/2022 ఇన్ ఓ.యస్.నెం.1558/2022

యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...అర్జీదారులు/వాదులు

-వర్సెస్-

ఇ.విజయ లక్ష్మి మరియు ఇతరులు. ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

మొదటి ప్రతివాదికి దావా సమన్లు

ఇ.విజయ లక్ష్మి భర్త లేటు నందగోపాల్,
ఇంటి.నెం.32/590, మేదరిస్ట్రీట్, కర్నూలు సిటి.

పై కోర్టు యందు పై అర్జీదారులు పై అర్జీ షెడ్యూలు దాఖల ఆస్థిపై ఇంజక్షన్ కోరుతూ, నీపై అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు అర్జీ పైన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 02-07-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

Vacant House plot bearing plot No.93A, in Survey No.138, admeasuring 122.22Sq Yards or 1100 Sq. Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with Boundaries.
Measuring:
East - West : 55 feets. North - South:20 feets
Bounded on :
East : Plot No.33 feet Road
West : Plot No.84B
North : Plot No.93B,&
South : Plot No.92B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 02-07-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.845/2022 ఇన్ ఓ.యస్.నెం.1558/2022

యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...అర్జీదారులు/వాదులు

- వర్సెస్ -

ఇ.విజయ లక్ష్మి మరియు ఇతరులు. ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

మొదటి ప్రతివాదికి దావా సమన్లు

ఇ.విజయలక్ష్మి భర్త లేటు నందగోపాల్,
ఇంటి.నెం.32/590, మేదరిస్ట్రీట్, కర్నూలు సిటి.

పై కోర్టు యందు పై అర్జీదారులు పై అర్జీ షెడ్యూలు దాఖల ఆస్థిపై ఇంజక్షన్ కోరుతూ, నీపై అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు అర్జీ పైన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 02-07-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

Vacant House plot bearing plot No.93A, in Survey No.138, admeasuring 122.22Sq Yards or 1100 Sq. Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with Boundaries.
Measuring: East - West : 55 feets. North - South:20 feets
Bounded on :
East : Plot No.33 feet Road
West : Plot No.84B
North : Plot No.93B,&
South : Plot No.92B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 02-07-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.846/2022 ఇన్ ఓ.యస్.నెం.1558/2022

యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...అర్జీదారులు/వాదులు

-వర్సెస్-

ఇ.విజయ లక్ష్మి మరియు ఇతరులు. ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

మొదటి ప్రతివాదికి దావా సమన్లు

ఇ.విజయ లక్ష్మి భర్త లేటు నందగోపాల్,
ఇంటి.నెం.32/590, మేదరిస్ట్రీట్, కర్నూలు సిటి.

పై కోర్టు యందు పై అర్జీదారులు పై అర్జీ షెడ్యూలు దాఖల ఆస్థిని ఒక అడ్వకేటు-కమీషనర్‌ని నియమించమని కోరి అర్జీదాఖలు చేసియున్నారు. సదరు అర్జీ పైన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 02-07-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

Vacant House plot bearing plot No.93A, in Survey No.138, admeasuring 122.22Sq Yards or 1100 Sq. Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with Boundaries.
Measuring:
East - West : 55 feets. North - South:20 feets
Bounded on :
East : Plot No.33 feet Road
West : Plot No.84B
North : Plot No.93B,&
South : Plot No.92B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 02-07-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.1558/2022

యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...వాదులు

-వర్సెస్-

ఇ.విజయ లక్ష్మి మరియు ఇతరులు. ...ప్రతివాదులు

మొదటి ప్రతివాదికి దావా సమన్లు

ఇ.విజయ లక్ష్మి భర్త లేటు నందగోపాల్,
ఇంటి.నెం.32/590, మేదరిస్ట్రీట్, కర్నూలు సిటి.

పై కోర్టు యందు పై షెడ్యూలు దావా, షెడ్యూలు దాఖల ఆస్థిపై డిక్లరేషన్ కోరుతూ, పై దావా నీపై దాఖలు చేసియున్నారు. సదరు దావా పైన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 02-07-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

Vacant House plot bearing plot No.93A, in Survey No.138, admeasuring 122.22Sq Yards or 1100 Sq. Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with Boundaries.
Measuring:
East - West : 55 feets. North - South:20 feets
Bounded on :
East : Plot No.33 feet Road
West : Plot No.84B
North : Plot No.93B, &
South : Plot No.92B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 02-07-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
వాది పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.1558/2022

యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...వాదులు

-వర్సెస్-

ఇ.విజయ లక్ష్మి మరియు ఇతరులు. ...ప్రతివాదులు

రెండవ ప్రతివాదికి దావా సమన్లు

ఇ.కిరణ్‌కుమార్ తండ్రి లేటు ఇ.నందగోపాల్,
ఇంటి.నెం.32/590,మేదరిస్ట్రీట్,కర్నూలు సిటి.

పై కోర్టు యందు పై షెడ్యూలు దావా, షెడ్యూలు దాఖల ఆస్థిపై డిక్లరేషన్ కోరుతూ,పై దావా నీపై దాఖలు చేసియున్నారు. సదరు దావా పైన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 02-07-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

Vacant House plot bearing plot No.93A, in Survey No.138, admeasuring 122.22Sq Yards or 1100 Sq. Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with Boundaries.
Measuring:
East - West : 55 feets. North - South:20 feets
Bounded on :
East : Plot No.33 feet Road
West : Plot No.84B
North : Plot No.93B, &
South : Plot No.92B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 02-07-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
వాది పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.372/2022

ఆంధ్రప్రగతి ప్రగతి గ్రామీణ బ్యాంకు క్రిష్ణనగర్ బ్రాంచ్, రెప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజరు, కర్నూలు. .... వాది

-వర్సెస్-

చంద్రిక సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ షరీన్ నగర్,కర్నూలు బై. .... ప్రతివాదులు

ప్రతివాదులకు దావా సమన్లు

1. యస్.మౌలాబి భర్త గూడుమియ్య, మొదటిలీడర్ ఇంటి.నెం.83/27-114,షరీన్ నగర్, కర్నూలు.
2. యస్.రత్నమ్మ భర్త వీరభద్రచారి,రెండవ లీడర్, ఇంటి.నెం.82/95,షరీన్ నగర్, కర్నూలు.
3. యస్.కమల్‌బీ భర్త యస్.అక్బర్‌బాష, ఇంటి.నెం.14/27-112బి,షరీన్ నగర్, కర్నూలు.
4. యస్.మున్నీ భర్త యస్.బాష, ఇంటి.నెం.81/11-4-16,షరీన్ నగర్, కర్నూలు.
5. యస్.బీబి భర్త యస్.అల్లాబకాష్, ఇంటి.నెం.83/27-111బి,షరీన్ నగర్, కర్నూలు.
6. యస్.హహెద్‌బీ భర్త యస్.ఖాధర్, ఇంటి.నెం.83/27-114,షరీన్ నగర్, కర్నూలు.
7. టి.ఎల్లమ్మ భర్త టి.పోషన్న, ఇంటి.నెం.83/27-108-బి,షరీన్ నగర్, కర్నూలు.
8. టి.తిరుపతమ్మ, ఇంటి.నెం.85/3, షరీన్ నగర్, కర్నూలు.
9. ఇ.చిట్టెమ్మ భర్త ఇ.చంద్రగౌడ్, ఇంటి.నెం.84/14,షరీన్ నగర్, కర్నూలు.
10. కె.మల్లమ్మ భర్త కె.వెంకటేశ్వర్లు, ఇంటి.నెం.82/24,షరీన్ నగర్, కర్నూలు.
11. యస్.అషాబీ భర్త యస్.సూర్‌మియ్య, ఇంటి.నెం.83/27-114,షరీన్ నగర్, కర్నూలు.
12. యస్.ఈశ్వరమ్మ భర్త యస్.వెంకటేశ్వర్లు, ఇంటి.నెం.82/95బి,షరీన్ నగర్, కర్నూలు.
13. యస్.శేషమ్మ భర్త యస్.విశ్వరూపాచారి, ఇంటి.నెం.82/95,షరీన్ నగర్, కర్నూలు.
14. యస్. మహబూబ్‌బీ భర్త యస్.కలాంసాహెబ్, ఇంటి.నెం.83/27-114,షరీన్ నగర్, కర్నూలు.
15. బి.యశోదమ్మ భర్త బి.సత్యనారాయణ, ఇంటి.నెం.83/23,షరీన్ నగర్, కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులైన మీ నుండి దావా మొత్తం రూ.8,02,459/-లు ఇందుపైన వడ్డీ,కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి పలుమార్లు సమన్లు పంపినను మీకు చేరనందున కోర్టువారు ఈ పత్రిక ద్వారా సమన్లు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 2-7-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 02-07-2024 **బి.అమరనాథ్**
వాది పరం అడ్వకేటు, కర్నూలు.